31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

బుధవారం,ఆగస్టు 19 ,2026 పేజీలు : 8

## భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



చురకలు విలేకరి, కొడిమ్యాల, ఆగస్టు 18 : భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కొడిమ్యాల మండలం తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూ భారతికి సంబం ధించిన పెండింగ్ అంశాలు, సాదా బైనా మా, మీ సేవ ఫైల్స్ లను పరిశీలించి పెండింగ్ ఉండకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడు తూ నూతనంగా ప్రవేశపెట్టిన భూ భార తి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమ స్యలపై ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారు లకు సూచించారు. మీ సేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు -మిగతా 2లో

### సూకపల్లి అర్బన్ కాలనీలో

## మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలి

### కాలనీలో పర్యటించిన జగిత్యాల ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 18: జగిత్యాల జిల్లా నూకపల్లి అర్బన్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు అవసరమైన స్థలాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. కాలనీలో పాఠశాల, అంగన్వాడీ భవనాల నిర్మాణానికి అనువైన స్థలాలను పరిశీలించి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నూకపల్లి అర్బన్ కాలనీలోని డబుల్ బెడ్రూమ్ ఇళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఇళ్ల చుట్టు పక్కల పేరుకుపోయిన చెత్త, డ్రైనేజీలు, పిచ్చి మొక్కలు, గడ్డి తదితరాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. డ్రైనేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ నూకపల్లి అర్బన్ కాలనీలో నివసిస్తున్న ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. పాఠశాల, అంగన్వాడీ భవనాల ఏర్పాటుతో స్థానిక ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు. కాలనీలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ నూకపల్లి అర్బన్ కాలనీలో ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రాధాన్యతనిస్తూ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాల, అంగన్వాడీ భవనాల నిర్మాణానికి అవసరమైన స్థలాలను పరిశీలించి, తదుపరి చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, డ్రైనేజీలను శుభ్రంగా ఉంచడంతో పాటు పిచ్చి మొక్కలు, గడ్డి తొలగించి పరిశుభ్ర మైన వాతావరణం కల్పించాలని అధికారులకు సూచిం చారు. ప్రజలకు -మిగతా 2లో

### తెలంగాణ గడ్డపై తొలి బహుజన

## పోరాటయోధుడు సర్వాయి పాపన్న

### రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి





చురకలు విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 18 : తెలంగాణ గడ్డపై బహుజన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన తొలి యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగా రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరిలక్ష్మన్ కుమార్ పేర్కొన్నారు.ఆయన 376వ జయంతిని పురస్కరించుకొని విగ్రహావిష్కరణకార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాలవేసి ఘన నివాళి అర్పించారు. సామాజిక అసమానతలు, అణచివేతకు వ్యతిరేకంగా పాపన్న గౌడ్ సాగించినపోరాటం బహుజన వర్గాల ఆత్మగౌరవం,ధైర్యానికి నిరంతరం స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు.సామాన్య కుటుంబం నుంచి ఎదిగి ప్రజల కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రలో ఒక గొప్ప బహుజన నాయకుడిగా నిలిచారని మంత్రి అడ్లూరి స్పష్టం చేశారు. ఆయన చేసిన పోరాటం భావితరాలకు ఆదర్శమన్నారు.మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడం,వారి ఆశయాల ను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రభుత్వ బాధ్యతగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వంటి మహనీయుల స్ఫూర్తితో బహుజన, అణగారిన వర్గాల సంక్షేమం,సామాజిక న్యాయం కోసం ప్రభుత్వం కృషిచేస్తుంద ని తెలిపారు.ఆయన చూపిన సామాజిక న్యాయమార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని మంత్రి పిలుపునిచ్చారు.

### కొండగట్టు రోడ్డు ప్రమాద స్థలాన్ని

## పరిశీలించిన జిల్లా ఎస్పీ



చురకలు విలేకరి, మల్యాల, ఆగస్టు 18 : జగిత్యాల జిల్లా కొండగట్టు వద్ద కరీంనగర్ జగిత్యాల ప్రధాన రహదారిపై సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ, ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై సంబంధిత పోలీసు అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రహదారి పరిస్థితి, వాహనాల కదలిక, వాహనాల వేగం తదితర అంశాలపై ఆరా తీసిన ఆయన, ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను అన్ని కోణాల్లో విచారించి సమగ్ర దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. ఘటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని పరిశీలించి వాస్తవాలను వెలికితీసేలా దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాహనదారులు అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల తీవ్రత పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముఖ్యంగా ముందున్న వాహనాలను ఓవర్టేక్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, వాహనాల మధ్య -మిగతా 2లో

### సామాజిక న్యాయానికి స్ఫూర్తి

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 18 : సామాజిక న్యాయానికి స్ఫూర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాన్య కుటుంబంలో జన్మించి, తన కాలంలోని సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను ప్రశ్నిస్తూ, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరుడిగా చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. పాపన్న కేవలం ఒక యుద్ధ వీరుడు కాదు. కోటలను జయించిన సైనిక నాయకుడిగా మాత్రమే ఆయనను చూడటం ఆయన చారిత్రక ప్రాధాన్యతను పరిమితం చేయడమే అవుతుందన్నారు. గోల్కొండ కోటను ఏలిన బహుజన చక్రవర్తిగా వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలను సమీకరించి, అప్పటి ఆధిపత్య వ్యవస్థలను సవాలు చేసిన ప్రజా నాయకుడిగా ఆయన తెలంగాణ ప్రజల జ్ఞాపకాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఆయన గాథలో -మిగతా 2లో

## ధైర్యసాహసాలకు ప్రతీక సర్వాయి పాపన్న



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 18 :** అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీరుడు సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని మండలంలోని ఆత్మనగర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతి ఉత్సవాలలో భాగంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నేటి యువతకు స్ఫూర్తిగా నిలిచి తెలంగాణ చరిత్రలో తనదైన ముద్ర వేసిన మహనీయుడు పాపన్న గౌడ్ అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలువేరి విజయ విజయ్,ఉపసర్పంచ్ యమునా మైసారెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీనివాస్,గౌడసంఘం అధ్యక్షులు వన్నెల రాజమల్లయ్య, వార్డ్ సభ్యులు భారత్, మనోజ్ లింగం,గ్రామస్తులు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన అధికారులు

-విద్యార్థులతో కలసి భోజనం చేసిన అధికారులు



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, ఆగస్టు 18 :** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల వైద్యధికారి ఆంజిత్ రెడ్డి అన్నారు. మండలంలోని వెల్లుల్ల గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం గ్రామపాలనధికారులతో కలిసి మధ్యాహ్న భోజనంలో వండే వంట సామాగ్రిని, కూరగాయలను తనిఖీ జరిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ఇందులో సర్పంచ్ గూడూరు తిరుపతి, హెచ్ఎం గడ్డం. శ్రీనివాస్ రెడ్డి, జిపిఓ లు నాగరాణి, రాజేశం, ఏఎన్ఎం సువర్ణవార్డ్ సభ్యులు మరియు టీచర్లు ఉన్నారు.

## తెలంగాణ చరిత్రలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ప్రత్యేక స్థానం



చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 18: తెలంగాణ చరిత్ర లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్కు ప్రత్యేక స్థానం ఉందని, అన్ని అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్ ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక పాపన్న విగ్రహం వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గౌడ కులంలో జన్మించినప్పటికీ, సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం ఒక్క కులానికి మాత్రమే పరిమితం కాలేదని, సమాజంలోని ప్రతి వర్గానికి న్యాయం, గౌరవం, సమాన హక్కులు దక్కాలనే లక్ష్యంతో ఆయన పోరాడారన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు, త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. అలాంటి మహనీయుడిని జయంతి సందర్భంగా స్మరించుకోవడం, ఆయన పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అని, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజల ఐక్యత కోసం ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ధర్మపురి గౌడ కులం అధ్యక్షులు నర్సాగౌడ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గడ్డం బాల గౌడ్, మాజీ ఎంపీటీసీ పాల్గొన్నారు.

# బోడకాకరకు మంచి డిమాండ్





**- బోడ కాకర రుచితో పాటు మంచి పోషకాలు**
**- హైబ్రిడ్ కాకర వచ్చిన, అటవికాకరనే ఇష్టపడుతున్న ప్రజలు**

**చురకలు విలేకరి, ఇబ్రహింపట్నం అగస్టు (18):**
బోడ కాకర...రుచితో పాటు పోషకాలు తింటే లాభాలివే కొన్ని సీజన్లలో కొన్ని రకాలు పండ్లు, కూరగాయలు కాస్తుంటాయి. సీజనల్ పండ్లు అయినా.. కూరగాయలు అయినా ఖచ్చితంగా తినాలని పెద్దలు చెబుతుంటారు. ప్రస్తుతం వర్షాకాలంలో అనేక రకాలు పండ్లు, కూరగాయలు కాస్తుంటాయి. వాటిల్లో ఆరోగ్యానికి అత్యంత లభం చేకుర్చేది భోడకాకర కాయవర్షాకాలంలో బోడ కాకరకు మంచి డిమాండ్ ఉంటుంది. జగిత్యాల జిల్లా లోని పటణాలు,పల్లేలు అనే తేడలేకుండా బోడకాకర కాయను అటవిలోనుండీ తెచ్చి న వాటిని మంచి డిమాండ్ పెట్టిమరి కోనుగోలు చఘస్తున్నారు.ఇటీవల కాలం లో భోడకాకర హైబ్రిడ్ బోడకాకర కాయ మార్కెట్ లోకీ వచ్చిన, అటవికాకరకే మంచి డిమాండ్ ఉంటుంది. అటవి ప్రాతం ఉన్న గ్రామలలో బోడకాకర కాయ దోరుకుతుంది. దీన్ని కొన్ని ప్రాంతాల్లో ఆకాకరకాయ, బొంత కాకరకాయ అని కూడా పిలుస్తారు.ఈ కాకరకాయ రుచితో పాటు పోషకాలు కూడా అందిస్తుంది. అటవీ ప్రాంతాలతో పాటు దిగువ ప్రాంత రైతులు బోడ కాకరకాయలు అధికంగా పండిస్తున్నారు. బోడకాకరతో పులుసు, వేపుడు కూర,పొడి చేసుకుని భోజన ప్రియులు ఇష్టంగా తింటారు. ఈబోడకాకరకాయల్లో రుచి మాత్రమేకాదు పోషక విలువలు, ఔషధ గుణాలు ఎన్నో ఉన్నాయి.ఇక బోడ కాకరకాయల గురించి తెలిసిన వాళ్ళు సీజన్ వచ్చిందంటే చాలు ఎక్కువగా తినడానికి ఆసక్తి చూపిస్తుంటారు. ప్రస్తుతం మార్కెట్లోఈ బోడ కాకరకాయ కిలో 300 రూపాయలుపైన పలికినా.. దీనిని కొనేందుకు ఆసక్తి చూపిస్తుంటారు.

బొడ కాకరతో ప్రయోజనాలు.. బోడ కాకరలో పోషక విలువలతో పాటు ఔషధ విలువలమెండుగా ఉంటాయి. బోడకాకరతో పీచు పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులోయాంటీ ఆక్సిడెంట్లు అధికమోతాదులో ఉంటాయి. అలాగే దీని వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది.బోడకాకరలో ఫోలేట్స్ అధికశాతం ఉంటాయి. దీని వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది బోడకాకర గర్భిణీలు తింటే గర్భస్థ శిశువు ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడుతుంది.బోడకాకరలోని కెరోటినాయడ్స్ కంటి సంబంధిత వ్యాధుల నివారణకు ఉపకరిస్తుంది. బోడ కాకరకాయ క్యాన్సర్ సహా ఇతర ఇన్ఫెక్షన్ల బారిన పడగకుండారక్షిస్తుంది. బోడకాకరలో ఉండేఫ్లవనాయిడ్లు వయస్సు మీరి వచ్చేముడతలను నియంత్రిస్తాయి.బోడ కాకరకాయను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.బోడ కాకర కాయలు తినడం వల్ల కండరాలు బలోపేతంఅవుతాయి.బోడ కాకరకాయలుశరీరంలోని కొవ్వును తగ్గించడానికి, బరువుతగ్గించడానికి ఎంతగానో సహాయపడతాయి.బోడ కాకర కాయలు తింటే బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు అదుపులో ఉంటాయి.ఫైటో న్యూట్రిషన్ కలిగిన బోడ కాకరకాయ శరీరంనుండి నీరసాన్ని తగ్గిస్తాయి. ఇది రోజంతా శరీరాన్ని శక్తివంతంగా ఉంచుతుంది.ఫైటో న్యూట్రిషన్ కలిగిన బోడకాకరకాయ శరీరంనుండి నీరసాన్నితగ్గిస్తాయి. ఇది రోజంతా శరీరాన్నిశక్తివంతంగా ఉంచుతుంది.బోడ కాకర కాయలలో ఫైబర్ ఉంటుంది. ఇది అజీర్ణాన్ని,మలబద్దకాన్ని, గ్యాస్ట్రిక్ అల్సర్‌సమస్యలను తగ్గిస్తుంది.బోడ కాకర కాయలు యాంటీఅలర్జీ లక్షణాలను కలిగి ఉంటాయిఇవి సీజనల్ వ్యాధుల నుంచికాపాడతాయని వైద్యులు సుచించారు. దింతో భోడకాకర కాయకు మంచి డిమాండ్ ఉంది.

### సామాజిక న్యాయానికి స్ఫూర్తి

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**మొదటి పేజీ తరువాయి....**ఆత్మగౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా భాగస్వామ్యం, అధికారంలో భాగస్వామ్యం వంటి విలువలు అంతర్లీనంగా కనిపిస్తాయని, 17వ శతాబ్దంలోనే సామాజికంగా వెనుకబడిన, అణగారిన వర్గాల ప్రజలను ఏకం చేసి తన పోరాటానికి పునాది వేసిన పాపన్న... అధికారం కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమై ఉండాల్సిన అవసరం లేదని తన కార్యాచరణ ద్వారా చాటిచెప్పిన ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు. ఈ సందర్భంగా ఆయన పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్.లత, బి. రాజ గౌడ్, డిఆర్వో ప్రసాద్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది, కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## కొండగట్టు రోడ్డు ప్రమాద స్థలాన్ని...

**మొదటి పేజీ తరువాయి...** తగినంత దూరం పాటించాలని, ప్రధాన రహదారులపై మరింత జాగ్రత్తగా ప్రయాణించాలని సూచించారు. ఎస్పీ వెంట డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, డీటీఓ మహమ్మద్ సందాని, మల్యాల సీఐ రాజ్ కుమార్, ఎన్హెచ్ అధికారులు ఉన్నారు.

### భూ భారతి దరఖాస్తులను

## వెంటనే పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి...**అందిం చాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించాలని, నివేదికలను సమయానికి సమర్పించాలన్నారు. ఈ తనిఖీలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కొడిమ్యాల తహసీల్దార్ నరేష్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సూకపల్లి అర్బన్ కాలనీలో

## మౌలిక వసతుల కల్పనకు...

**మొదటి పేజీ తరువాయి...**ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతుల పనులను సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, హౌసింగ్ డి ఈ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్ సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో భాగంగా మొక్కల పంపిణీ



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు,18 :** కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 33 వార్డుల్లో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత, మున్సిపల్ కమిషనర్ వి.రాఘవేంద్ర ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా నివాస గృహాల్లో పెంచుకునే పూల మొక్కలు, ఇతర మొక్కలను ప్రతి వార్డులోని ప్రతి ఇంటికి సంబంధిత వార్డు కౌన్సిలర్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, వార్డు సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, వార్డు అధికారులు, ఆర్పీలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు. ప్రతి ఇంటా మొక్క పచ్చదనంతో కోరుట్ల పట్టణం అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**చురకలు విలేకరి ఎండపల్లి,ఆగస్టు 18 :** మండల కేంద్రంలో కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. పాపన్న గౌడ్ చేసిన పోరాటాలు, సేవలను గుర్తు చేసుకున్నారు. నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, డైరెక్టర్లు, సంఘ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## మహాధర్నాను విజయవంతం చేయండి




**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అగష్టు (18) :** సీపీఎస్ రద్దు, పీఆర్సీ అమలు, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలనే డిమాండ్లతో సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని పిఆర్ టి యు టిఎస్ జిల్లా అధ్యక్షులు బోయినిపల్లి ఆనంద్ రావు పిలుపునిచ్చారు.మంగళవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో 2026-27 సంవత్సరానికి సంబంధించిన పిఆర్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బొమ్మెన చిన్నయ్య, జిల్లా కార్యదర్శి ఈ. శ్రీధర్ కుమార్, మండల అధ్యక్షులు జై. అశోక్, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర రావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్. మహేష్, సభ్యులు కె. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోబోటిక్ సర్జరీ ద్వారా మోకాళ్ళ మార్పిడి

**-యశోద ఆసుపత్రి రోబోటిక్ సర్జన్ దాచేపల్లి సునీల్**




**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 18 :** ఆధునిక విధానాల్లో రోబోటిక్ సర్జరీ అనేది విజయవంతమైన ఆపరేషన్ అని దీని ద్వారా మోకాళ్ళ మార్పిడి చేయించుకోవచ్చునని హైదరాబాద్లోని సోమాజిగూడ యశోద ఆసుపత్రికి చెందిన ప్రముఖ రోబోటిక్ సర్జన్ డాచేపల్లి సునీల్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం సోమాజిగూడ యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో రోగులకు మోకాళ్ళ మార్పిడి..రోబోటిక్ సర్జరీ ప్రయోజనాలపై ప్రముఖ రోబోటిక్ సర్జన్ దాచేపల్లి సునీల్ అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మోకాళ్ళ మార్పిడి ఆపరేషన్ తర్వాత చాలా మందికి నొప్పి నుంచి ఉపశమనం లభించి సాధారణ జీవితానికి తిరిగి వచ్చి తమ పనులు తామే చేసుకోవచ్చు నన్నారు.ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 30లక్షలకు పైగా మోకాళ్ళ మార్పిడి ఆపరేషన్లు జరుగుతు న్నాయని వివరించారు.సరైన సమయం లో మోకాళ్ళ మార్పిడి చేయించుకోవడం ద్వారా 20 నుంచి 25 సంవత్సరాలు మంచి ఫలితాలు ఉండే అవకాశం ఉందన్నారు.అనవసరమైన ఖర్చులు కంటే ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఆధునిక టెక్నాలజీపై ఖర్చు చేయడం ఎంతో ఉపయోగకరమన్నారు. సోమాజిగూడ లోని యశోద ఆసుపత్రిలో మోకాళ్ళ మార్పిడి ఆపరేషన్లను ప్రతి రోజు నిర్వహిస్తున్నట్లు రోగులు సద్వినియోగం చేసుకోవాల న్నారు.నిజం చెప్పాలంటే మోకాళ్ళ మార్పిడి అనేది ఒక విజయవంతమైన రోబోటిక్సర్జరీ అని కిడ్నీలపై దుష్ప్రభావాల ప్రమాదాన్ని కూడా తగ్గించు కునేందుకు ఇది చక్కని అవకాశమ న్నారు.మోకాళ్ళ మార్పిడి చికిత్స చేయకుండా వదిలేస్తే కొంతమంది ఒక దశలో మంచానికే పరిమితమైన సందర్భాలు ఎన్నో ఉన్నాయని ఉదహ రించారు. ఈ అవగాహన సదస్సులో సీనియర్ మేనేజర్ సుధీర్ కుమార్, మేనేజర్ హరీష్ రెడ్డి తదితరులున్నారు.

# సాంకేతిక విద్యాశాఖను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

**-యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేసే ఆలోచనను ఉపసంహరించుకోవాలి**

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి : అక్రమ్ మాలిక్**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు 18 :** పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి శాఖలో విలీనం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనను తక్షణమే విరమించు కోవాలని పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే జీవో నంబర్ 97ను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్ డిమాండ్ చేశారు. మంగళవారం కోరుట్ల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు తరగతులను బహిష్కరించి రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఏఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణం వరకు ర్యాలీ చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అక్రమ్ మాలిక్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్య పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించే ప్రత్యేక వ్యవస్థ అని అన్నారు. దీనిని శక్తి శాఖలో విలీనం చేయడం వల్ల సాంకేతిక విద్యా వ్యవస్థ తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు ప్రైవేటీకరణ దిశగా వెళితే పేద మధ్యతరగతి విద్యార్థులకు తక్కువ ఖర్చుతో డిప్లొమా విద్య అందుబాటులో లేకుండా పోతుందని అన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందుబాటులో ఉంచాల్సిన ప్రభుత్వం వారిని ఉన్నత విద్యకు దూరం చేసే నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు.పాలిటెక్నిక్ కళాశాలలను సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కొనసాగించాలని జీవో నంబర్ 97ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సాంకేతిక విద్యా మండలిని విశ్వవిద్యాలయంగా అప్గ్రేడ్ చేస్తామని గతంలో ప్రభుత్వం ప్రకటించిందని, దీనికి మంత్రివర్గ ఉపసంఘం కూడా ఆమోదం తెలిపిందని గుర్తుచేశారు. అనంతరం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి దానిని సాంకేతిక విద్యాశాఖ పరిధిలోకి తీసుకువస్తామని చెప్పినప్పటికీ ఆ దిశగా ప్రభుత్వం ముందుకు సాగలేదన్నారు. తాజాగా ఐటీఐలు ఏటీసీలు పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో చేర్చాలన్న ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. ప్రభుత్వం సాంకేతిక విద్యాశాఖతో ఆటలాడితే ఏఐఎస్ఎఫ్ చూస్తూ ఊరుకోదని అక్రమ్ మాలిక్ హెచ్చరించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీ వల్ల విద్యార్థులు కార్మికులుగా మారే పరిస్థితి ఏర్పడుతుందని విమర్శించారు. వేలాది మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షలు రాసి పాలిటెక్నిక్ కళాశాలల్లో చేరుతున్నారని తాజా నిర్ణయాలతో వారు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో చదువుతున్న లక్షలాది మంది విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని ల్యాబ్లను ఆధునీకరించాలని వర్క్షాప్లు హాస్టళ్లను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వం ఆలోచించడం సరికాదని తక్షణమే ఆ ఆలోచనను ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కోరుట్ల అధ్యక్ష, కార్యదర్శులు ఓరుగంటి విష్ణుతేజ, గని, నాయకులు ముజీబ్, జయదీప్, అస్లామ్, మహేందర్, కళాశాల సమితి సభ్యులు హర్ష, భాస్కర్, అక్షయ్, సత్య, విగ్నేష్, అభిషేక్, రాజేష్, గర్ల్స్ సన, రక్షిత, మీనాక్షి, తిరుమల, సౌమ్య, అక్షయ, వర్షిత తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ముగిసిన సోషల్ ఆడిట్



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అగష్టు (18) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఉన్నత పాఠశాలలో సోషల్ ఆడిట్ మంగళవారం ముగిసినట్లు ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి బండారి మధు తెలిపారు. ఈసందర్భంగా మండలవిద్యాధికారి మాట్లాడుతూ మండలంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశల కోజన్ కొత్తూరు, గోదురు ఉన్నత పాఠశాలలో సోషల్ఆడిట్ జరిగిందన్నారు.ఈ సోషల్ ఆడిట్లో భాగంగా సేఫ్టీ ప్రమాణాలు పాటిస్తున్నారా, సేఫ్టీ కమిటీ నిర్మాణం జరిగిందా, అదేవిధంగా గ్రంథాలయ నిర్వహణ సరిగ్గా జరుగుతుందా, గ్రంథాలయ కమిటీ ఏర్పాటు జరిగిందా, మధ్యాహ్న భోజనం యొక్క మెనూ పాటిస్తున్నారా, పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉన్నాయా, టాయిలెట్స్ పక్కాగా ఉన్నాయా, రికార్డ్లు సరిగ్గా మైంటైన్ చేస్తున్నారా, విద్యార్థులకు రెమిడీయల్ తరగతుల నిర్వహణ జరుగుతున్నదా ఇలా అన్ని విషయాలు క్షుణ్ణంగా పరిశీలించడం జరిగినట్లు తెలిపారు.ఇక్కడ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు,18 :** కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ రైసుద్దీన్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని నాయకులు కొనియాడారు. ఆయన ధైర్యం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్,కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆర్డీవో కార్యాలయ భవన నిర్మాణానికి స్థల పరిశీలన



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 18 :** జగిత్యాల జిల్లాలోని ధరూర్ క్యాంప్ లో నూతన ఆర్డీవో కార్యాలయ భవన నిర్మాణానికి మంగళవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ భూ స్థలాన్ని పరిశీలించారు. కార్యాలయ భవన నిర్మాణానికి అనువైన స్థలం, అందుబాటులో ఉన్న విస్తీర్ణం, మౌలిక వసతులు తదితర అంశాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు, అవసరమైన చర్యలపై అధికారులతో జిల్లా కలెక్టర్ చర్చించారు. కార్యాలయ భవన నిర్మాణానికి సంబంధించి స్థల పరిశీలన అనంతరం తదుపరి చర్యలు చె పట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల అర్బన్ తహసీల్దార్ రామ్మోహన్ , హౌసింగ్ డి.ఈ. భాస్కర్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వైల్డ్ లైఫ్ ఫోటోగ్రఫీలో ప్రత్యేకత చాటుతున్న ధర్మపురి ఫోటోగ్రాఫర్

**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 18 :** ధర్మపురి పట్టణానికి చెందిన వడ్లూరి సాత్విక్ యువ ఫోటో గ్రాఫర్ వైల్డ్ లైఫ్ ఫోటోగ్రఫీ విభాగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొంటున్నాడు. జెఎన్టియు లో బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్ ఉన్నత చదువులు పూర్తి చేసి సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా ఉద్యోగం చేస్తూ తండ్రి వారసత్వం గా నేర్చుకున్న ఫోటో గ్రాఫిక్ పై మక్కువ వదలలేదు.




186వ వరల్డ్ ఫోటోగ్రఫీ సందర్భంగా యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫోటోగ్రఫీ పోటీలలో బెస్ట్ ఫోటో సర్టిఫికెట్ అందుకున్నారు వడ్లూరి సాత్విక్. బాహుబలి, ఆర్ఆర్ఆర్, మగధీర సినిమాలకు సినిమాటోగ్రాఫర్ గా పనిచేసిన సెంథిల్ మరికొంత మంది అంతర్జాతీయ స్థాయి ప్రముఖ ఫోటో గ్రాఫర్లు న్యాయనిర్ణేతగా వ్యవహరించి నిర్ణయం చేసిన ఉత్తమ ఫోటోల ఎంపికలో సాత్విక్ తీసిన అడవులు, వన్యప్రాణి సంరక్షణ కాన్సెప్ట్ లో తీసిన జింక ఫోటో ఉత్తమ ఫోటోగా ప్రదర్శనకు ఎంపికైంది. వైల్డ్ లైఫ్ ఫోటోగ్రఫీలో సాత్విక్ తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుతూ పలువురు ప్రశంసలు అందుకున్నాడు.

# ఎమ్మెల్యే సంజయ్ దొర అహంకారపు మాటలు మానుకోవాలి

### -కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ రైస్ఉద్దీన్



**చురకలు ప్రతినిధి కోరుట్ల, ఆగస్టు,18 :** కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావుపై కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ రైస్ అన్నారు. జువ్వాడి కృష్ణారావు లేవనెత్తిన ప్రజా సమస్యలు, ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా వ్యక్తిగతంగా అవమానించేలా అహంకారపూరిత వ్యాఖ్యలు చేయడం ఎమ్మెల్యే విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలిపారు.కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు కాంట్రాక్టర్‌గా ఉన్న సమయంలో ప్రభుత్వ కాంట్రాక్టులు ఇప్పించడంలో జువ్వాడి రత్నాకర్‌రావు పాత్ర ఉన్న విషయాన్ని ఎమ్మెల్యే సంజయ్ మరిచిపోయారా అని ప్రశ్నించారు.జువ్వాడి సోదరులను పదేపదే స్థానికేతరులుగా పేర్కొంటున్న ఎమ్మెల్యే సంజయ్.. ఇదే నియోజకవర్గం నుంచి చిన్నమనేని విద్యాసాగర్‌రావు మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని సూచించారు. అలాగే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత వంటి నాయకులు కూడా తమ స్వస్థల నియోజకవర్గాలకు భిన్నమైన ప్రాంతాల్లో పోటీ చేసి ప్రజల ఆదరణతో గెలిచిన విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు.ప్రజలు ఆదరించి గెలిపించిన తర్వాత స్థానికులు--స్థానికేతరులు అనే తేడా ఉండదని, ప్రజల తీర్పే అంతిమమని రైస్ స్పష్టం చేశారు.నియోజకవర్గాల పునర్విభజన సమయంలో కోరుట్ల పేరుతో కొత్త నియోజకవర్గం ఏర్పడినప్పుడు మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాలు అందులో భాగమయ్యాయని తెలిపారు. పునర్విభజనతో ఏర్పడిన నియోజకవర్గం లో స్థానికతను రాజకీయ ఆయుధంగా ఉపయోగించుకోవడం సరైన పద్ధతి కాదన్నారు.జువ్వాడి కుటుంబాన్ని స్థానికేతరులుగా ప్రశ్నించే ముందు కల్వకుంట్ల కుటుంబం కూడా ఇతర నియోజకవర్గాల్లో పోటీ చేసిన విషయాన్ని ఎమ్మెల్యే సంజయ్ గుర్తు చేసుకోవాలని అన్నారు. ప్రజలు ఎక్కడి వ్యక్తిని ఆదరించి గెలిపిస్తే అక్కడే ఆయన ప్రజా ప్రతినిధిగా మారుతారని, ప్రజాస్వామ్యంలో ఎవరు ఎక్కడి నుంచి పోటీ చేయాలనే విషయాన్ని నిర్ణయించేది ప్రజలేనని పేర్కొన్నారు. జువ్వాడి కృష్ణారావు అధికారంలో ఉన్నా లేకపోయినా నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని రైస్ తెలిపారు.అలాంటి ప్రజా నాయకుడిపై వ్యక్తిగతంగా, అవమాన కరంగా మాట్లాడటం బాధ్యతాయుత మైన ప్రజాప్రతినిధి స్థాయికి తగదన్నారు .ఇకనైనా వ్యక్తిగత విమర్శలు, అవమానకర వ్యాఖ్యలు మానుకుని ప్రజా సమస్యలపై మాట్లాడాలని ఎమ్మెల్యే సంజయ్‌ను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ రైస్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్‌నవీన్, స్పోక్స్‌పర్సన్ బత్తుల నరేష్, కౌన్సిలర్లు మాసుల ప్రవీణ్, అజయ్, నరేష్, ముఖీమ్, జనరల్ సెక్రటరీ మార్గం కిరణ్, జట్టి లక్ష్మణ్, వైస్ ప్రెసిడెంట్లు లవ్ కుమార్, గణేష్, కంబ సురేష్, బుర్ర మహేందర్, అందే మారుతి, షేక్ మొహమ్మద్, వంగ వేణు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

### - ఇబ్రహింపట్నం తహసీల్దార్ వరప్రసాద్



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఆగస్టు (18) :** సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం తహసీల్దార్ వరప్రసాద్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వరప్రసాద్ జయంతి వేడుకల్లో పాల్గొని సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ వరప్రసాద్ మాట్లాడుతూ, సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప వీరుడు, ప్రజా నాయకుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. సామాన్య ప్రజల హక్కుల కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు.సమాజంలో అసమానతలు తొలగి ప్రతి ఒక్కరూ గౌరవంగా జీవించే పరిస్థితులు ఏర్పడాలని సర్వాయి పాపన్న గౌడ్ ఆకాంక్షించారని, ఆయన ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తహసీల్దార్ అన్నారు. యువత సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్రను తెలుసుకుని ఆయన ధైర్య సాహసాలు,పట్టుదల,ప్రజల పట్ల ఉన్న నిబద్ధతను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.జయంతి వేడుకలను కేవలం ఉత్సవాలకే పరిమితం చేయకుండా మహనీయుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. సమాజఅభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని,పరస్పర సహకారం తో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు .మండలంలోని ఆయా గ్రామాల్లో గౌడ కుల సంఘాల ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం తో పాటు,ఆయన సేవలను స్మరించు కున్నారు.ఈ కార్యక్రమంలో గౌడ కుల సంఘం నాయకులు,సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు, యువకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

### కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌పై బీఆర్ఎస్

# అబద్ధపు ప్రచారాలు మానుకోవాలి

### -టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ : శేర్ నర్సారెడ్డి

**చురకలు ప్రతినిధి కోరుట్ల ఆగస్టు 18 :** కల్యాణలక్ష్మి షాదీముబారక్ పథకాల అమలుపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న నిరాధార ఆరోపణలు అబద్ధపు ప్రచారాలు వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి మండిపడ్డారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కల్యాణలక్ష్మి పథకానికి చట్టబద్ధత కల్పించకపోవడం వల్లే ప్రస్తుతం న్యాయపరమైన సమస్యలు తలెత్తాయని అన్నారు. హైకోర్టులో కేసు విచారణ సందర్భంగా తాత్కాలికంగా ఎదురైన న్యాయపరమైన సమస్యలను సాకుగా చూపి ప్రభుత్వం పథకాలను పూర్తిగా నిలిపివేస్తోందంటూ బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై బీఆర్ఎస్ నాయకులు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం ఎలాంటి లోపాలు లేకుండా సరైన విధానంలో ఉత్తర్వులు జారీ చేసి ఉంటే ప్రస్తుత పరిస్థితి ఉత్పన్నమయ్యేది కాదన్నారు. లోపభూయిష్టమైన జీవోల కారణంగానే న్యాయపరమైన ఇబ్బందులు వచ్చాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల అమలుకు పూర్తిగా కట్టుబడి ఉందని శేర్ నర్సారెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాట్ల కారణంగా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిందని, వాటిపై రాష్ట్ర ప్రభుత్వం డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేయనున్నట్లు తెలిపారు.బీఆర్ఎస్



నాయకులు కల్లబొల్లి మాటలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు. కల్యాణలక్ష్మి షాదీముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం యథావిధిగా కొనసాగిస్తుందని శేర్ నర్సారెడ్డి స్పష్టం చేశారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట ఆగస్టు 18 :** గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 21 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లాపోలీస్ కార్యాలయం లో గ్రీవెన్స్‌డే కార్యక్రమం నిర్వ హించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 21 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించి, వినతులు,ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారు నికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించు కుంటూ ప్రజలకు మరింత సమర్ధ వంతంగా సేవలందించడం జరుగు తుందని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# న్యాయం కోసం పోరాడిన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్

**-మండల గౌడ సంఘం అద్యక్షులు కార్తిక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 18 :** సామాన్యుల గౌరవం, న్యాయం కోసం పోరాడిన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని మండల గౌడ సంఘం అద్యక్షులు కార్తిక్ గౌడ్ ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య లు అన్నారు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద ఎల్లారెడ్డి పేట గౌడసంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల గౌడ సంఘం అద్యక్షులు గంట కార్తిక్ గౌడ్ ఆద్వర్యంలో ఆయన కార్యాలయంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కేవలం అధికారం కోసం కాకుండా సామాన్య ప్రజలకు గౌరవం, రక్షణ,న్యాయం కల్పించాలనే సంకల్పం తో పోరాడిన మహనీయుడని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడి, స్వశక్తితో ఎదిగి ప్రజల్లో ఆత్మగౌరవాన్ని నింపిన యోధుడిగా పాపన్న గౌడ్ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. ఆయన ధైర్యసాహసాలు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలగందుల నర్సింహులు,ఎఎంసి చైర్మన్ షేక్ సాబేరా భేగం వైఫ్ చైర్మన్ రామ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు సద్ది లక్ష్మారెడ్డి,షేక్ గౌస్,వంగ గిరిధర్ రెడ్డి బండారి బాల్ రెడ్డి, నందికిషన్ మేగి నర్సయ్య సందుపట్ల లక్ష్మారెడ్డి, సాయికిరణ్ నాయక్‌గౌడ సంఘం సభ్యులు ఫందిర్ల లింగంగౌడ్ సత్తయ్య గౌడ్ నారాయణగౌడ్ తిరుపతి గౌడ్ ప్రతిప్‌గౌడ్ వెంకటేష్ గౌడ్,రామా గౌడ్ ఎల్లాగౌడ్ దేవాగౌడ్ బాలాగౌడ్ నారాయణ గౌడ్ బుచ్చాగౌడ్ మెండే శ్రీనివాస్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



## వెంకటాపూర్ సబ్ సెంటర్, పెద్దలింగాపూర్

# పీహెచ్‌సీలో డీఎంహెచ్‌ఓ ఆకస్మిక తనిఖీలు

**-ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆగస్టు 18 :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ మంగళవారం ఎల్లారెడ్డిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపరిధిలోని వెంకటాపూర్ సబ్ సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించారు.సబ్ సెంటర్‌లో అందుతున్న వైద్య సేవలు,సిబ్బంది హాజరు,మందుల లభ్యత,రికార్డుల నిర్వహణ,గర్భిణీలు,బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న ఆరోగ్య సేవలను పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వ ఆరోగ్య సేవలు సకాలంలో అందేలా సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని డీఎంహెచ్‌ఓ సూచించారు.గర్భిణీల ఆరోగ్య పరీక్షలు, టీకాలు, కుటుంబ సంక్షేమ సేవలు, సాధారణ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం డీఎంహెచ్‌ఓ పెద్దలింగా పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా సందర్శించి ఆసుపత్రిలోని వైద్య సేవలను పరిశీలించారు. ఓపీ సేవలు, మందుల నిల్వలు,ల్యాబొరేటరీ సేవలు, సిబ్బంది హాజరు,రికార్డుల నిర్వహణ తదితర అంశాలను తనిఖీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు పూర్తిస్థాయిలో వినియోగించు కునేలా సిబ్బంది కృషి చేయాలని, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌ఓ సూచించారు.ఆరోగ్య కేంద్రాల్లో పరిశు భ్రత, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, అవసరమైన మందుల లభ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు డీఎంహెచ్‌ఓ తెలిపారు ఇట్టి తనికీ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాంరెడ్డి, వైద్యాధికారి డాక్టర్ జీవన జ్యోతి, డాక్టర్ ప్రేమ కుమార్, మహేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# గోపాల్‌పూర్‌లో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఫిబ్రవరి 18 :** మంథని మండలం గోపాల్ పూర్ గ్రామంలోని ఐదో వార్డ్ మెంబర్ కొప్పుల రాఘవ పటేల్ 25 లక్షల సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు నిధులు మంజూరు కావడంతో కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆదేశాల మేరకు గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా నిధులు మంజూరు కావడంతో గ్రామంలో పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడ రాజయ్య, ఉప సర్పంచ్ దాసరి రమాదేవి వార్డు సభ్యులు సుంకరి రవి, జంగం సుమన్,పద్మ,సరిత సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొప్పుల భూమయ్య, చంద్రు రాజమల్లు,రాజయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# జిపిఓకు సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆగస్టు 18 :** పంద్రాగస్టు సందర్భంగా బెస్ట్ ఎంప్లాయ్ అవార్డును ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ అగ్రవాల్ చేతుల మీదుగా అందుకున్న శుభ సందర్భంగా ఎల్లారెడ్డిపేట జిపిఓ రజినిని కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలు కప్పి అభినందనలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. అధికారు లు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తే మంచి గుర్తింపు ఉంటుందని ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని జిపిఓ రజినిని అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు,వార్డు సభ్యులు అంతేర్పుల గోపాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి బండారి బాల్రెడ్డి మద్దుల శ్రీపాల్ రెడ్డి బి పేటరాజ్ కుమార్ బిఎల్ ఓ అంజిబాబు తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**-నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-బీసీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో వేడుకలు**



**చురకలు ప్రతినిధి సిరిసిల్ల, ఆగస్టు 18 :** సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బీసీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నిర్వహించగా,ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరై పాపన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి సౌజన్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి,సీపీఓ శ్రీనివాసాచారి,జిల్లాపరిశ్రమల శాఖ అధికారి హనుమంతు,జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న,గౌడ సంఘం ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## సుందిళ్ల దేవాలయ ఆదాయం 9,43,622



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 18 :** రామగిరి మండలంలోని సుప్రసిద్ధ దేవాలయమైన సుందిళ్లలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీ ఆదాయం 9,43,62 2 వచ్చినట్లు ఆలయ ఆలయ చైర్మన్ కోర్కొప్పుల సత్యనారాయణ గౌడ్ ఈవో రాజకుమార్ తెలిపారు.రామగిరి మండలం, సుందిళ్ల గ్రామం లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మంగళవారం స్వామివారి సన్నిధిలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ హుండీ లెక్కింపులో మొత్తం రూ. 9,43,621/-ఆదాయం లభించింది.దేవస్థానానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తుల రాక పెరగడంతో హుండీ ఆదాయం కూడా పెరుగుతోందని దేవస్థాన అధికారులు, పాలకవర్గం తెలిపారు..ఈ లెక్కింపు కార్యక్రమంలో పెద్దపల్లి డివిజన్ దేవాదాయ శాఖ పరిశీలకులు ఆర్. ప్రవీణ్, దేవస్థాన చైర్మన్ కోర కొప్పుల సత్యనారాయణ గౌడ్, ధర్మకర్తల మండలి సభ్యులు రేకుంట్ల రవి, శ్రీనివాసరావు, సమ్మయ్య, జనగామ హేమలత, అర్చకులు రుద్రపట్ల జయంతి శర్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీ రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు కూడా లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగం జన సంఘం జిల్లా అధ్యక్షుడి ఎన్నిక ఏకగ్రీవ



**చురకలు ప్రతినిధి,వరంగల్ ఆగస్టు 18 :** బేడ బుడగ జంగం జన సంఘం వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా సిరిగిరి జంపయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ బాలాజీ నగర్ లో జరిగిన సమావేశంలో రాష్ట్ర నాయకులు సిరిపాటి వేణు నూతన కమిటీని ప్రకటించి, జంపయ్యకు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిరిపాటి వేణు మాట్లాడుతూ.. ఎస్సీ జాబితాలోని బేడ బుడగ జంగాలకు రావాల్సిన విద్యా, ఉద్యోగ హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో హక్కుల సాధన కోసం ఉధృత ఉద్యమాలు చేస్తామని తెలిపారు.నూతన అధ్యక్షుడు సిరిగిరి జంపయ్య మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కార్యవర్గానికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లావ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహించి, కుల బాంధవులను ఒక్కతాటిపైకి తెచ్చి సంఘ బలోపేతానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.నూతన కమిటీ అధ్యక్షులు సిరిగిరి జంపయ్య,ఉపాధ్యక్షుడు తూర్పాటి రవి,ప్రధాన కార్యదర్శి పస్తం శంకర్,కోశాధికారి వారణాసి పెద్ద లక్ష్మి,ఉప ప్రధాన కార్యదర్శి గంధం పరమేష్,ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తూర్పాటి లింగయ్య, ఉపాధ్యక్షుడు రాజు పలేందర్, ప్రధాన కార్యదర్శి పత్తి బసవ శివ, ఇతర నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల పెంపుకి "జలసిరి" పథకం

**-జిల్లా డిప్యూటీ సీఈఓ సంజీవ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 18 :** భూగర్భ జలాల పెంపుకే జలసిరి పథకమని పెద్దపల్లి జిల్లా డిప్యూటీ సీఈవో ఆకుల సంజీవ రావు అన్నారు. మంగళవారం రత్నాపూర్ గ్రామంలో రామగిరి ఖిల్లా ప్రాంతంలోని పల్లె ప్రకృతి వనం ప్రాంతంలో ఫామ్ ఫండ్ నిర్మాణం పనులను సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీ రావు, ఎంపీడీవో బద్రి శైలజా రాణి తో కలిసి ప్రారంభించారు. వి.బి.జి రామ్.జి ఉపాధి హామీ పథకం కింద ఈ నిర్మాణం జరుగుతుందన్నారు. 12 మీటర్ల పొడవు x 12 మీటర్ల వెడల్పు x 2 మీటర్ల లోతుతో నిర్మాణం జరుగుతుంది. రూ.1.27 లక్షల నిధులు మెటీరియల్ కొరకు కేటాయించారు. 260 మస్టర్లు కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి టి.ఏ మల్కా అఖిల, సెక్రటరీ గంగుల సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్ సందవేన జ్యోతి పాల్గొన్నారు.

# ఫర్నిచర్ షాప్ గోదాంలో అగ్నిప్రమాదం..ఒకరు సజీవ దహనం..



**చురకలు ప్రతినిధి సిరిసిల్ల,ఆగస్టు 18 :** రాజన్న సిరిసిల్ల జిల్లా పెద్దూరులో మంగళవారం ఉదయం ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పెద్దూరులోని మహాలక్ష్మి ఫర్నిచర్ షాప్ అండ్ గోదాంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ఉత్తరప్రదేశ్‌కు చెందిన కూలీ మహమ్మద్ ఇస్లాం సజీవ దహనమయ్యాడు.ఫర్నిచర్ షాపులో నలుగురు కూలీలు నిద్రిస్తున్న సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలను గమనించిన ముగ్గురు కూలీలు సురక్షితంగా బయటకు రాగా, మహమ్మద్ ఇస్లాం మాత్రం మంటల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయాడు.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని తీవ్రంగా మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయా? లేక ఎవరైనా కావాలని నిప్పు పెట్టారా? అనే కోణాల్లో పోలీసులు విచారణ చేస్తున్నారు.ఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే, డిఎస్పీ నాగేంద్ర చారి లు పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. ఫైర్ సిబ్బందితో పాటు సీఐ శ్రీనివాస్ సహాయక చర్యలను పర్యవేక్షించారు.ఈ అగ్నిప్రమాదంలో సుమారు రూ.40 నుంచి రూ.45 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు ఫర్నిచర్ షాప్ యజమాని తెలిపారు. అప్పులు చేసి, లోన్లు తీసుకుని షాప్ నిర్వహిస్తున్నానని, అగ్నిప్రమాదంతో తీవ్రంగా నష్టపోయానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని, నష్టపరిహారం అందించాలని వేడుకున్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# సర్పంచుల సమస్యలు సమన్వయంతో పరిష్కరించాలి

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 18 :** సర్పంచుల సమస్యలు అధికారులు పరిష్కరించాలి అని పెద్దపెల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ విజయ రమణారావు అన్నారు. బుధవారం పెద్దపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు పాల్గొన్నారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్కే గార్డెన్స్ లో ఎంపీడీఓ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు హాజరయ్యారు.ఈ సందర్బంగా పలు అంశాలపై చర్చించి గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలను సర్పంచులు ప్రభుత్వ విప్ విజయరమణ రావు,అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్బంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ... అధికార యంత్రాంగం మరియు 30 గ్రామాల సర్పంచ్లు ప్రతి అంశంపై చర్చించడం జరిగింది. ప్రధానంగా విద్య, వైద్యం, తాగునీరు, విద్యుత్, పంచాయతీ రాజ్ ఇంజనీర్, ఆర్‌డబి, పంచాయతీ రాజ్ మరియు వ్యవసాయ శాఖ, మీషన్ భగీరథ వివిధ శాఖల అధికారులు, సర్పంచులతో కలిసి సమీక్షించడం జరిగిందని తెలిపారు. అధికారులు గ్రామాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి సర్పంచుల సమన్వయంతో పరిష్కరించాలన్నారు. గ్రామాల అభివృద్ధికి సర్పంచులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసమస్యలు తీర్చాలన్నారు. ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని పెద్దపల్లి మండల విద్యాభివృద్ధికి 16కోట్ల నిధులు ఖర్చు చేస్తామన్నారు.నూతన పాఠశాల భవనాలు, భవనాల మరమ్మతులు,కాంపౌండ్ వాల్స్ నిర్మాణం,టాయిలెట్స్ నిర్మాణం మరియు ఇతర అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు.సర్పంచులు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని వారు కోరారు.రాబోయే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు పూర్తిస్థాయి సమాచారంతో సభకు రావాలని ఆదేశించారు.గ్రామాల్లో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎం.పి.ఓ, మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు పెద్దపల్లి జిల్లాలో మంత్రుల పర్యటన



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి )ఆగస్టు 18 :** రాష్ట్ర ఆర్‌అండ్‌బీ, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బుధవారం పెద్దపల్లి జిల్లాలో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని, రామగుండం ప్రాంతాల్లో పలు ఆర్‌అండ్‌బీ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడంతో పాటు బహిరంగ సభల్లో పాల్గొననున్నారు.

**పర్యటన వివరాలు**

మంత్రులు ఉదయం 11.30 గంటలకు పెద్దపల్లి ఐడీఓసీకి చేరుకుంటారు. అనంతరం 11.45 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గర్రెపల్లి వద్ద ఆర్‌అండ్‌బీ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు.మధ్యాహ్నం 12.10 నుంచి 1.45 గంటల వరకు సుల్తానాబాద్‌లో ఆర్‌అండ్‌బీ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి, అనంతరం నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు.మధ్యాహ్నం 2 నుంచి 2.30 గంటల వరకు శివపల్లిలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు నివాసంలో మంత్రులు భోజనం చేస్తారు.మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆర్‌అండ్‌బీ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి, అనంతరం జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. సాయంత్రం 4.30 నుంచి 5.45 గంటల వరకు రామగుండంలో ఆర్‌అండ్‌బీ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు.మంత్రుల పర్యటనకు సంబంధించిన కార్యక్రమాలను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కవర్ చేయాలని జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారులు కోరారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై వేసినవి అక్రమ కేసులే

**-కాంగ్రెస్ నేతలపై నిప్పులు జరిగిన సిపిఐ నేత మర్రి**
**-పట్టాలను కాపాడాల్సిన బాధ్యత నాయకులు, అధికారులదే..**
**-న్యాయం చేయకపోతే పోరాటం ఉధృతం "మర్రి" హెచ్చరిక**
**-మూడో రోజుకు చేరిన జర్నలిస్టుల దీక్షలు**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 18 :** ప్రభుత్వమే స్వయంగా పట్టాలు, సర్వే నంబర్లు, ఇంటి నంబర్లు ఇచ్చినప్పటికీ జర్నలిస్టుల నివేశన స్థలాలపై అక్రమ కేసులు పెట్టి వారిని రోడ్డుపైకి లాగడం కాంగ్రెస్ నాయకులు , రెవెన్యూ అధికారుల తీవ్ర నిర్లక్ష్యానికి, అసమర్థతకు పరాకాష్ట అని సీపీఐ సీనియర్ నాయకులు మర్రి వెంకట స్వామి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యను పరిష్కరించ కుండా అధికార యంత్రాంగం కాలయాపన చేస్తే సహించేది లేదని, అవసరమైతే ప్రజా సంఘాలు, అఖిలపక్ష పార్టీలను కలుపుకుని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకుడు గూడూరు స్వామిరెడ్డి జర్నలిస్టుల నివేశన స్థలాలపై అక్రమంగా కేసులు నమోదు చేయించడాన్ని నిరసిస్తూ హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో పాత్రికేయులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం మూడో రోజుకు చేరుకున్నాయి.దీక్షా శిబిరాన్ని సందర్శించిన సిపిఐ సీనియర్ నాయకులు మర్రి వెంకటస్వామి జర్నలిస్టులకు సంపూర్ణ సంఘీభావం ప్రకటించి మాట్లాడారు.

**పట్టాలు ఇచ్చిన ప్రభుత్వమే..**

ఉపఎన్నికల సమయంలో అప్పటి కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ తదితరులు చట్టబద్ధంగా 120 గజాల స్థలాలకు పట్టాలు అందజేశారని ఆయన గుర్తుచేశారు. జర్నలిస్టులు అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్నారని, అందరికీ ఇంటి నంబర్లు సైతం మంజూరయ్యా యని తెలిపారు. ప్రభుత్వ రికార్డుల్లో స్పష్టంగా ఉన్న భూమి విషయంలో అధికారులు వాస్తవాలను న్యాయస్థానం ముందుంచి సమస్యను పరిష్కరించా ల్సింది పోయి,కోర్టు పేరుతో చేతులు దులుపుకోవడం దారుణమన్నారు. న్యాయస్థానం నుంచి ఎలాంటి స్టే ఉత్తర్వులు లేనప్పటికీ అధికారులు, నాయకులు ఎందుకు తాత్సారం చేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి..**

జర్నలిస్టుల నివేశన స్థలాల సమస్యను తక్షణమే పరిష్కరించడంతో పాటు,అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్న బాధిత జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు తక్షణమే స్పందించి జర్నలిస్టులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, తహసీల్దార్, ఆర్డీవో వెంటనే దీక్షాశిబిరాన్ని సందర్శించి సమస్య పరిష్కారంపై లిఖితపూర్వక హామీ ఇవ్వాలని, లేని పక్షంలో జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని జిల్లా వ్యాప్తంగా విస్తరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధిత జర్నలిస్టులు, జేఏసీ నాయకులు వంగల హనుమంత్ గౌడ్,వేల్పుల రత్నం,ఓసిజెఎసి నాయకురాలు ప్రభావతి రెడ్డి,బీసీ జెఏసి నాయకులు చందుపట్ల జనార్ధన్ ముదిరాజ్ సంఘం నాయకులు కొలిపాక సమ్మన్న ప్రజా సంఘాల నాయకులు, వివిధ వర్గాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**జమ్మికుంటలో కాంగ్రెస్ వార్తలను బహిష్కరిస్తాం...**

**జమ్మికుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నర్సిని శ్రీనివాస్...**

హుజురాబాద్ జర్నలిస్టుల స్థలాలపై కోర్టు కేసును కాంగ్రెస్ నాయకుడు స్వామి రెడ్డి సంహరించుకునేలా హుజురాబాద్,జమ్మికుంట ప్రాంతాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేయాలని లేకుంటే జమ్మికుంట ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల వార్తలను బహిష్కరిస్తామని జమ్మికుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నర్సిని శ్రీనివాస్ హెచ్చరించారు.హుజురాబాద్ జర్న లిస్టులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు జమ్మికుంట ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత కొన్నేళ్లుగా హుజురాబాద్ జర్నలిస్టులు ఎదురుచూస్తున్న నివేషణ స్థలాలను పొందినప్పటికీ వాటిపై కాంగ్రెస్ నాయకుడు స్వామి రెడ్డి కేసు వేయడం విడ్డూరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమం లో జమ్మికుంట జర్నలిస్టులు నసిరుద్దీన్, సదానందం, భీమన్న, సాయికుమార్, రవి, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

**చురకలు విలేఖరి,మల్యాల,ఆగస్టు, 18 :** మల్యాల మండలలోని ఓబులా పూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయమైన సమాచారం మేరకు మల్యాల ఎస్ఐ సందీప్ తన సిబ్బందితో పేకాట స్థావరంపై పై దాడి చేసి 8 మంది వ్యక్తులను చాకచక్యంగా పట్టుకోవడం జరిగింది. పేకాటరాయుళ్ల వద్ద నుండి 6780 రూపాయల నగదు, అలాగే పేకాట కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సందీప్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై సందీప్ మాట్లాడుతూ పేకాట నిర్వహించడం, డబ్బులు పందెం గా పెట్టి జూదం ఆడడం చట్టరీత్యా నేరమని మల్యాల పోలీసుల ద్వారా హెచ్చరించడం అయినది.ఇలాంటి అసాంఘిక చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## డిప్లొమా విద్యార్థిని ఆత్మహత్య



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఆగస్టు 17 :** మల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిరిపూర్ గ్రామానికి చెందిన నునావత్ శృతిక (17) అనే విద్యార్థిని మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోలాస అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీలో డిప్లొమా 2వసంవత్సరం చదువుతున్న శృతిక గతంలో ఒక యువకుడిని ప్రేమించిందని, ఈ విషయం తెలిసి తల్లిదండ్రులు ఆ యువకుడిపై కేసు నమోదు చేశారన్నారు. ఆగస్టు 17న తండ్రి నునావత్ తిరుపతి కూతురిని చూడడానికి కాలేజీకి వెళ్లగా, శృతిక మళ్లీ ఆ యువకుడితో ఫోన్లో మాట్లాడుతున్నట్లు కాలేజి సిబ్బంది ఆమె తండ్రికి తెలిపారు.దీంతో తండ్రి ఆమెను ఇంటికి తీసుకువచ్చాడు.తిరుపతి కూరగాయల అమ్మడానికి వెళ్లగా,ఇంట్లో ఎవరులేని సమయంలో శృతిక గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందని, శృతిక గత ప్రేమ వ్యవహారం బయటకు తెలిసి కుటుంబ పరువు పోతుందనే మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ఏ.అనిల్ తెలిపారు.

# నిరుద్యోగం నుంచి జాతీయ అవార్డు దాకా వడ్లూరి రవీందర్ దృశ్య శిల్పి జీవనయానం

**-అభిరుచే ఆయుధంగా... కెమెరాయే ప్రాణంగా!**
**ఫోటోగ్రఫీలో దిట్ట వడ్లూరి**
**-ఆగస్టు 19...ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవం సందర్భంగా**





**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...9440595494**

కంటికి కనిపించే బాహ్య ప్రపంచాన్ని కాంతి కిరణాల సాయంతో కాలాతీత జ్ఞాపకంగా మలచే అపురూప దృశ్య సంస్కృతి ఛాయాగ్రహణం. ఆగస్టు 19న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవం కేవలం ఒక సాంకేతిక సంబరం మాత్రమే కాదు;మానవ భావోద్వేగాలను, సామాజిక చలనశీలతను, ప్రకృతి రమణీయతను నిశ్శబ్దంగా నిక్షిప్తం చేసే కళాత్మక తాత్వికతకు లభించే నీరాజనం. 1826లో జోసెఫ్ నీస్ఫోర్ నీప్స్ తొలి శాశ్వత ఛాయాచిత్ర ప్రయోగంతో వేసిన పునాది, 1839లో లూయీ డాగెర్ ఆవిష్కరించిన 'డాగెరియోటైప్' సాంకేతికత ద్వారా ప్రపంచానికి ఒక సరికొత్త దృశ్య భాషను అందించింది. గంటల తరబడి కాంతి సంయోగం కోసం నిరీక్షించిన రసాయన ద్రావణాల తొలినాళ్ల నుంచి, సెకనులో వెయ్యో వంతు కాలంలో దృశ్యాన్ని నిక్షిప్తం చేసే నేటి అత్యాధునిక డిజిటల్, కృత్రిమ మేధస్సు యుగం వరకు ఫొటోగ్రఫీ సాధించిన పరిణామం అద్భుతమైనది. ఈ పరిణామ క్రమంలో కెమెరాను ఒక భౌతిక సాధనంగా కాక, తన అంతశ్చేతనకు ప్రతీకగా మలచుకుని నాలుగు దశాబ్దాలుగా నిశ్శబ్ద తపస్సు చేస్తున్న అరుదైన దృశ్య శిల్పి, తెలంగాణలోని జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్యక్షేత్రానికి చెందిన వడ్లూరి రవీందర్.గోదావరి నదీ ప్రవాహ సౌందర్యం, ధర్మపురి పురాతన ఆలయాల శిల్పకళా వైభవం నడుమ పెరిగిన రవీందర్, డిగ్రీ పూర్తి కాగానే ఉద్యోగావకాశాలు లేక నిరాశ చెంద కుండా తనలోని సృజనాత్మక దృష్టినే జీవనాధారంగా ఎంచుకున్నారు. 1987లో సొంతంగా స్టూడియోను స్థాపించి ప్రారంభించిన ఆయన ప్రస్థానం తెలుగు నేల దృశ్యకళా చరిత్ర లో ఒక విశిష్ట అధ్యాయం.నలుపు-తెలుపు ఫిల్మ్‌రోల్స్,డార్క్‌రూమ్ రసాయ నాలు,నియంత్రిత కాంతి అవసరమైన సంక్లిష్ట కాలంలో రవీందర్ సాంకేతి కతపై సంపూర్ణ పట్టు సాధించారు. కేవలం పాస్‌పోర్ట్ సైజు చిత్రాలకే పరిమితం కాకుండా సూక్ష్మ కళా రూపాలను,వినూత్న ఛాయాగ్రహణ ప్రయోగాలను ఆయన చేపట్టారు. ఒకే చిత్రంలో ఒకే వ్యక్తిని భిన్న కోణాల్లో, వేర్వేరు ఎత్తుల్లో చూపించే ప్రత్యేక కంపోజిషన్లు,చింతగింజపై శ్రీ వేంకటే శ్వర స్వామి దివ్య రూపాన్ని ఆవిష్క రించడం,సూక్ష్మమైన బియ్యపు గింజపై అక్షరాలు-చిత్రాలను తీర్చిదిద్దడం, వ్యర్థ పదార్థాల నుంచి జీవకళ ఉట్టిపడే కళారూపాలను సృష్టించడం వంటివి ఆయన సృజనాత్మక ప్రతిభకు నిదర్శ నాలుగా నిలిచాయి.రవీందర్ సాధన క్రమంగా జర్నలిజం రంగం వైపు విస్తరించింది. టీవీ5 న్యూస్ ఛానల్ ధర్మపురి నియోజకవర్గ రిపోర్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ వార్తా ప్రసారాల లో చిత్రాలకున్న భావవ్యక్తీకరణ బలాన్ని చాటారు. ఒక సమగ్ర వార్తకు వంద పేజీల విశ్లేషణ చేకూర్చలేని ప్రభావాన్ని ఒక్క నిశిత ఛాయాచిత్రం కొన్ని క్షణాల్లో సమాజానికి చేరవేస్తుందన్న సత్యాన్ని ఆయన నిరూపించారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ సాధనలో 1999 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ ఫొటోగ్రఫీ పోటీలో తృతీయ బహుమతి, 2003లో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ నుంచి తృతీయ బహుమతి, 2004 శాతవాహన ఉత్సవాల్లో ప్రత్యేక నగదు పురస్కారం,2011, 2012 సంవత్సరాల్లో సమాచార శాఖ ద్వితీయ పురస్కారాలు, 2013 జిల్లా స్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం, 2015 అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో ఉత్తమ ప్రతిభా పురస్కారం వంటి ఎన్నో విజయాలు ఆయన కృషికి దక్కాయి.ఈ నిరంతర కళాతపస్సుకు కలికితురాయి గా నిలిచింది బెంగళూరులోని ప్రఖ్యాత చిత్రకళా పరిషత్‌లో కర్ణాటక మీడియా అకాడమీ,సమాచార-పౌర సంబంధాల శాఖ సంయుక్తంగా నిర్వహించిన 'ఫోకస్ ఆన్ న్యూస్ 2.0'జాతీయ స్థాయి పోటీ. దేశవ్యాప్తంగా వందలాది మంది ప్రసిద్ధ ఫొటో జర్నలిస్టులు సమర్పించిన వేలాది చిత్రాల మధ్య రవీందర్ చిత్రీకరించిన అరుదైన 'వుడెన్ టైప్ బటర్‌ఫ్లై' (చెక్క ఆకృతిలో కనిపించే సహజ సీతాకోకచిలుక) ఛాయాచిత్రం ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. కర్ణాటక రవాణాశాఖ మంత్రి రామ లింగారెడ్డి, సమాచార శాఖ కమిషనర్ డాక్టర్ బి.ఆర్. మమత, కర్ణాటక మీడియా అకాడమీ చైర్‌పర్సన్ ఆయేషా ఖానమ్ చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఫొటో జర్నలిస్ట్ పురస్కారం, బంగారు జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకోవడం తెలుగు నేల సృజనాత్మక శక్తికి దక్కిన సమున్నతగౌరవం.ప్రకృతి సహజత్వాన్ని,జీవ వైవిధ్యాన్ని, పరివర్తన కు ప్రతీకగా నిలిచే సీతాకోకచిలుకను కళాత్మకంగా బంధించిన తీరు న్యాయనిర్ణేతలను ఎంతగానో ఆకట్టు కుంది.నేటి స్మార్ట్‌ఫోన్ యుగంలో ప్రతి ఒక్కరి చేతిలో కెమెరా అందుబాటులో ఉన్నప్పటికీ,దృశ్యంలోని జీవాన్ని, లోతైన భావాన్ని పట్టుకోవడం కేవలం నిబద్ధత గల కళాకారుడికే సాధ్యం.కాంతి తీవ్రత ,కోణం,నేపథ్య విస్తృతి,రంగుల సమన్వ యం,అంతర్గత కథనాన్ని వెలికితీసే నైపుణ్యం మాత్రమే ఒక సాధారణ ఫొటోను అపురూప కళాఖండంగా మారుస్తాయి.కృత్రిమ మేధస్సు విస్తరి స్తున్న నేటి డిజిటల్ యుగంలోనూ మానవ హృదయ స్పందనకు, కళాత్మక అంతర్దృష్టికి ప్రత్యామ్నాయం లేదని రవీందర్ ప్రస్థానం చాటిచెబుతోంది. ధర్మపురి గోదావరిఅలల నుంచి జాతీయ స్థాయి పురస్కార వేదికల వరకు సాగిన ఆయన జీవనయానం, యువతకు నిరుద్యోగ నిరాశను అధిగ మించి అభిరుచినే ఉన్నత సాధనగా మలచుకోవచ్చనే గొప్ప స్ఫూర్తిని పంచుతోంది.ప్రపంచ ఛాయా చిత్ర దినోత్సవం వేళ,వెలుగు నీడల నడుమ కాలగమనాన్ని దృశ్య రూపంలో శాశ్వతీకరిస్తున్న ఈ 'కెమెరా తపస్వి' సాధన తెలుగు సమాజానికి గర్వ కారణంగా నిలుస్తుంది.

# అవగాహన పెంచుకోండి.. పరిహారం పొందండి..

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 18 :** గ్యాస్ ప్రమాదాలు జరిగాయన్న వార్తలు తరుచుగా వింటూనే ఉంటాం.ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా కొన్ని సార్లు దుర్ఘటనలు చోటు చేసుకుంటూన్నాయి.మానవ ఆరోగ్యం, పర్యావరణ పరి రక్షణ లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం సిలిండర్లను రాయితీపై ఇస్తున్నాయి. గ్యాస్ సిలెండర్ ప్రమాదం జరిగితే ఆయిల్ కంపెనీలు లయబిలిటీ ఇన్సూరెన్స్ కింద ఉచితంగా పరిహారం అందజేస్తాయి.సరైన అవగాహన లేక పోవడం తో, గ్యాస్ కంపెనీ లు సైతం అవగాహన కల్పించక పోవడం తో వినియోగదారులు ఆర్థికంగా నష్టపోతు న్నారు. మరణిస్తే రూ. 6 లక్షల వరకు,గాయపడితే ఆస్పత్రి ఖర్చులకు రూ.2 లక్షల వరకు,ఆస్తి నష్టం కలిగితే రూ.లక్షల వరకు పొందే వీలుంది.





ప్రమాదం జరిగిన వెంటనే సంబం దించిన పోలీస్ స్టేషన్ కు,గ్యాస్ ఏజెన్సీ కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలి.

**నష్టపరిహారం పొందే విధానం ఇలా...**

**హరి అశోక్ కుమార్, సీనియర్ న్యాయవాది, జగిత్యాల.....**

ప్రమాదం జరిగిన వెంటనే సంబంధించిన పోలీస్ స్టేషన్ లో ఎఫ్. ఐ. ఆర్ నమోదు చేయించాలి.గ్యాస్ కనెక్షన్ ఉన్న కంపెనీకి రాత పూర్వక ఫిర్యాదు చేయాలి.గ్యాస్ ఏజెన్సీ అధికారులు,ఆయిల్ కంపెనీ ప్రతి నిధులు సంఘటన స్థలానికి వచ్చి క్షేత్ర స్థాయి లో విచారణ జరుపుతారు.ఏ కారణం తో ప్రమాదం జరిగిందనే విషయం లో నిశిత పరిశీలన చేస్తారు.విచారణ అనంతరం ఎఫ్ ఐ ఆర్ కాపీ, మరణిస్తే పోస్టు మార్టము రిపోర్ట్, మరణ ధ్రువపత్రం,గాయపడితే మెడికల్ బిల్లులు,డిస్చార్జ్ సమ్మరీ,డాక్టర్ ప్రిస్క్రిప్షన్,ఆస్తి నష్టం కలిగితే ఫోటో లు,అంచనా పత్రాలు అందించాల్సి ఉంటుంది.కంపెనీ భీమా సంస్థ పరిశీలన అనంతరం భాధితులకు లేదా నామినీ లకు పరిహారం అందజేస్తారు.

# పుష్కరాల రోడ్డుకు భూమి పరిశీలించిన అధికారులు

**-భూములు కోల్పోకుండా చూడాలంటున్న రైతులు**

**చురకలు, విలేఖరి,వెల్గటూర్, ఆగస్ట 18 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గోదావరి పుష్క రాల నిర్వాహణలో భాగంగా యాత్రికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర రహదారి పాశిగామ నుండి కోటిలింగాల కు వెళ్లే వై జంక్షన్ వరకున్న ప్రస్తుత రోడ్డును డబుల్ రోడ్డు నిర్మించేందుకు సంబంధిత అధికారులు మంగళవారం భూమిని పరిశీలించారు. రోడ్డు నిర్మాణానికి రూ.4 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. దీనివల్ల రైతులు తమ పట్టా భూములు కోల్పోనుండడంతో ఆందోళన చెందుతున్నారు.తమకు ఎలాంటి సమాచారం లేకుండా, ప్రజాభిప్రాయం సేకరించకుండా,ఎలా రోడ్డు నిర్మాణం చెప్పడతారని పాశిగామ రైతులు అధికారు లను ప్రశ్నిస్తూ అడ్డుకున్నారు. పట్టాభూములు కోల్పోతే నష్ట పరిహారం ఎవరిస్తారని,ఇప్పటి కే ఉన్న రోడ్డు క్రింద భూములు కోల్పోయినట్లు, తిరిగి విస్తరణ చేపడితే ఉన్న భూమి మొత్తం పోయేలా ఉందని చిన్న, సన్న కారు రైతులువాపోతున్నారు. రైతులు భూములుకోల్పోకుండా పక్కనున్న కెనాల్ ను కలుపుకొని రోడ్డు విస్తరించాల ని కోరుతున్నారు. అనంతరం రైతులు రోడ్డు విస్తరణ



పనుల కు తాము వ్యతిరేకం కాదని, ప్రజాభిప్రాయ సేకరణ చేసి, తమ భూములు పోకుండా, తమకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ రైతులు స్థానిక తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో పలువురు పాశిగామ రైతులు, పాల్గొన్నారు.

# ఆగస్టు 19 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**-ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా సాన్వి డిజిటల్ ఫోటోగ్రాఫర్ పాలోజి శంకర్ చక్రి తీసిన అద్భుత చిత్రాలు**

**-ఫోటోగ్రఫీలో రాణిస్తున్న పాలోజి శంకర్ చక్రి**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆగష్టు 18 :** రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన పాలోజి శంకర్‌చక్రి గత28 సంవత్స రాల నుండి ఫోటో గ్రాఫర్ గా వృత్తిని ఎంచుకొని చిన్నతనం నుండే ఫోటోగ్రఫీ రంగం వైపు అడుగు వేసి తన అన్న ఫోటోగ్రాఫర్ కాగా అన్నతో కలిసి ఫోటోగ్రఫీ నేర్చుకొని ఫోటోగ్రఫీ రంగంలోనే ఉండి ఎన్నో మనసుకు హత్తుకునే ఛాయాచిత్రాలు తన మెలికల





తో ఎన్నో ఛాయాచిత్రాలను తీసి ఫోటో గ్రఫీ రంగంలో రాణిస్తూ బ్లాక్ అండ్ వైట్ రీల్ ఫోటో నుంచి డిజిటల్ ఫోటోల వరకు అద్భుత చిత్రాలు ఎన్నో తీసి పలు సర్టిఫికెట్స్ సెలెక్ట్ అయిన ఫోటోస్ తీసిన ఎన్నో అద్భుతాలు ఉన్నాయి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా తాను తీసిన చాయ చిత్రాలను పలువురిని ఆకట్టుకున్న చిత్రాలను తీసి మన్ననాలు పొందారు పొందుతున్నారు సాన్వి డిజిటల్ ఫోటో స్టూడియో నిర్వాకులు పాలోజి శంకర్ చక్రి,ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా తీసిన ఛాయాచిత్రాలు





# యాంటీ డ్రగ్స్,పోక్సో చట్టంపై అవగాహన



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఆగస్టు 18 :** కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం యాంటీ డ్రగ్స్,పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ పి.గోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై ముఖ్య అతిథిగా ఎ.నరేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం విద్యార్థుల ఆరోగ్యం,విద్యాభ్యాసం, భవిష్యత్తు పై తీవ్రప్రభావం చూపుతుందని తెలిపారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని,చెడు స్నేహాలు మరియు వ్యసనాలకు లోనుకాకుండా తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్కు సంబంధించిన చట్టపరమైన నిబంధనలు, వాటి వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. పోక్సో చట్టం గురించి వివరిస్తూ, బాలలు, బాలికలపై లైంగిక నేరాల నుంచి రక్షణ కల్పించేందుకు ఈ చట్టం అమలులో ఉందని తెలిపారు. విద్యార్థులు తమ హక్కులు, రక్షణ చర్యలు మరియు అనుచిత ప్రవర్తన ఎదురైనప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కలిగి ఉండాలని సూచించి చారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ప్లాట్లపై కేసును

# ఉపసంహరించుకోవాలి




**-జేఏసీ నేత వంగల హనుమంత్ గౌడ్**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 18 :** హుజురాబాద్ లో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై కోర్టులో వేసిన కేసును బేషరతుగా కాంగ్రెస్ నేత గూడూరు స్వామి రెడ్డి ఉపసంహ రించుకోవాలని జేఏసీ నాయకులు వంగల హనుమంత్ గౌడ్ డిమాండ్ చేశారు. స్థానిక జర్నలిస్టులు చేపట్టిన రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని సందర్శించిన హనుమంత్ గౌడ్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ?ఈ సందర్భంగా వంగల హనుమంత్ గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టుల గురించిన నివాస స్థలాలు పూర్తిగా చట్టబద్ధమైనవని, వీఆర్వో, గిర్దావర్ (ఆర్ఐ), డిప్యూటీ తహశీల్దార్, ఆర్డీవో, జేసీల పరిశీలన అనంతరం జిల్లా కలెక్టర్ ఆమోదంతో సర్వే నంబర్లతో, ప్లాట్ నెంబర్లతో అధికారిక పట్టాలను అందజేశారని తెలిపారు. నిబంధనల ప్రకారం కేటాయించిన ప్రభుత్వ భూమిపై కావాలని కేసులు వేసి జర్నలిస్టులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. సమస్య పరిష్కారంపై కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ నుంచి లిఖితపూర్వక హామీ లభించేంత వరకు దీక్షా శిబిరాన్ని ఎత్తివేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

**కాంగ్రెస్ నేత ప్రణవ్ బాబు చొరవే ముఖ్యం**

అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కేసు వేసిన వ్యక్తి కూడా ఆ పార్టీకి చెందినవారేనని, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వొడితల ప్రణవ్ బాబు, మంత్రులు పెద్దమనసుతో చొరవ తీసుకుని ఈ వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పేద జర్నలిస్టుల న్యాయమైన హక్కుల కోసం సాగే ఈ పోరాటానికి జేఏసీ తరఫున నైతిక మద్దతుతో పాటు అవసరమైన సహకారాన్ని కూడా అందిస్తామని హనుమంత్ గౌడ్ భరోసా ఇచ్చారు.